


# చిదంబర రహస్యం

బండారు లక్ష్మి

క్లాసిఫైడ్ :- ఒక సంవత్సరంలో రిటైరవబోతున్న కాలేజీ ప్రిన్సిపాలుగారికి వధువు కావలెను సుమారు నలభై సంవత్సరముల వయసు చదువు సంస్కారము కలిగిన స్త్రీల నుండి అప్లికేషన్లు కోరబడుచున్నవి. వితంతువు అయినను అప్లై చేయవచ్చును.



ప్రకటన చదివి పకపకా నవ్వేడు భాస్కర్, పేపరు ఎదుటి సీటులో వున్న రవికిస్తూ.

"మావాళ్ళు ఈయన పిల్లలకు దసరా పండుగని, రిటైరయిపోతూ పెళ్ళి చేసుకుంటాడట. పాపం ఈ-యనెవరో, ఇన్నాళ్ళకు పెళ్ళిమీద పోయింది మనసు" అంటూ మళ్ళీ నవ్వేడు.

రవి ప్రకటన చదివి "మన దేశంలో యిరవై ఏళ్ళకే పెళ్ళో పెళ్ళో అంటారు గానీ అసలు పెళ్ళికి ఈ వయసులోనే పెళ్ళి చేసుకుంటారట. రిటైరయ్యాకే కదా భార్య అవసరం" అన్నాడు.

రవి ఆఫీసయిపోయాక తిన్నగా పార్కులోకి వెళ్ళి కూర్చున్నాడు. అతని ఆలోచనలన్నీ అక్క కస్తూరి మీదే వున్నాయి.

ఆ ప్రకటనలోని ప్రిన్సిపాలుగారికి అక్కయ్య కస్తూరిచేత అప్లయి చేయిస్తే బాగుంటుంది. కాని ఆ మాటంటేనే కస్తూరి కరవటానికి వస్తుంది. ఎంత ఆలోచించినా రవికి ఆలోచన తట్టలేదు. సరే ఏమైతే అవుతుందని, మర్నాడు ఆఫీసుకు శలవుపెట్టి కస్తూరి ఫోటో ఒకటి తీసుకొని ప్రిన్సిపాలు గారి దగ్గరకు బయలుదేరాడు రవి భార్యకు కూడా చెప్పకుండా.


కస్తూరి యింటర్ చదువుతుండగానే తండ్రి సుబ్బరామయ్య సంబంధాలు చూడడం మొదలుపెట్టేడు. కస్తూరి పట్టుదలగా చదివి యింటర్ ప్యాసయింది. బి.ఏ.లో చేరకుండానే కస్తూరికి పెళ్ళి సంబంధం కుదిరిపోయింది. అప్పుడే పెళ్ళి చేసుకోనని కస్తూరి ఎంత పట్టుపట్టినా సుబ్బరామయ్య వూరుకోలేదు. మంచి సంబంధం అనుకున్నప్పుడల్లా దొరుకుతుందా అని వాదించి పెళ్ళి చేసేసేడు.

పెళ్ళయిన తరువాత కూడా కస్తూరి అత్తో సుఖపడలేదనే చెప్పాలి పల్లెటూరు, వుండడానికి పెద్ద లోగిలి, పందికరాల భూమి వున్నా ఆ యింట్లో నౌకర్లకు జీతం భత్యం లేని పని మనుషుల్లాగ ప్రొద్దస్తమానం పనితోనే సరిపోయేది.

పిల్లలతోనూ, పురిటికొచ్చిన ఆడపిల్లలతోనూ, వచ్చిపోయే చుట్టాలతోనూ ఆ యిల్లు విజయవాడ రైల్వే స్టేషను ఫారంలా వుండేది. కాసేపు ఏదైనా పుస్తకం చదువుకుందామన్నా తీరుబడి వుండేది కాదు.

కస్తూరి భర్త కూడా ఏహో వ్యాపకాలతో పగలంతా బయటే తిరిగి ఏ రాత్రికో యింటికి చేరేవాడు. ఈ సంబంధంతో కూతురు ఏం సుఖపడిపోతుందని సుబ్బరామయ్య అనుకున్నాడో కస్తూరికి అర్థమయ్యేది కాదు. అన్నిటి కంటే తోడి కోడళ్ళ పుల్లవిరుపు మాటలు మరీ భరించలేకపోయేది కస్తూరి.

మొదటి పండుగకు వెళ్ళి తిరిగివచ్చిన పదిరోజులకు లాగుంది ఓ సాయంకాలం "నిద్దు ముంచుకొస్తోంది" అంటూ వచ్చి ఒళ్ళు మోసుకొచ్చి మంచంమీద పడిపోయేరు కస్తూరి




భర్తను. నాలుగు రోజులు యమ బాధపడ్డి, యిక పడలేక అందరి దగ్గరా శలవు తీసు కొని కస్తూరి నుదుటి కుంకుమను తీసుకు పోయాడు కస్తూరి భర్త. తల వాడిన కూతుర్ని చూసి వలవలా ఏడుస్తున్న సుబ్బ రామయ్య వైపు తలెత్తి ఒకసారి సూటిగా చూసింది కస్తూరి.

కాలుతున్న గునపంతో గుండెల్లో పొడిచినట్టుయింది సుబ్బరామయ్యకు.

"చక్కగా చదువుకుంటున్న దాన్ని కావాలని ఈ నరకంలో తోసేవు. యింకిప్పు డెందుకు నాన్నా 'ఏడుస్తావు?" అని ప్రశ్నించినట్టున్న ఆ చూపను సుబ్బ రామయ్య చచ్చిపోయేవరకూ కూడా మర్చి పోలేదు.

కూతురి వైధవ్యాన్ని సుబ్బరామయ్య భరించలేకపోయాడు. మంచాన పడ్డాడు. పోయేముందు రవిని పిలిచి "అక్కకు నావల్ల చాలా అన్యాయం జరిగిపోయింది. దాని యిష్టానికి వ్యతిరేకంగా ఏమీ చెయ్యకు." అని చెప్పి మరీ పోయాడు సుబ్బరామయ్య.

తరువాత కస్తూరి బి. ఎ. ప్యాసయి బి. ఇడి. అయి ఆ వూర్లోనే స్కూల్లో టీచరుగా జాయినయింది.

రవికి మనసులో అక్క మళ్ళి పెళ్ళి చేసుకుంటే బావుణ్ణని వింత కోరికగ వున్నా భయపడి ఆ విషయం అక్క ముందు అనలేక పోయేవాడు.

అక్కడికీ ఒకసారి ధైర్యాన్ని కూడ దీసుని "అక్కా మా కామర్స్ లెక్చరరు గారు నీ గురించి అడుగుతున్నారు. ఆయ

# చిదంబర రహస్యం

నకు లేని అభ్యంతరం నీకెందుకు" అన్నాడు రవి, కస్తూరి కొంచెం పుల్లానంగా వున్న శ్రైము చూసి.

కస్తూరి చేస్తున్నపని ఆపుచేసి "నేనే వైనా పల్లెటూరికి బదిలీ చేయించుకుందా మనుకుంటున్నాను" అంది మృదువుగా.

"నువ్విక్క డుండడం యిష్టంలేక. అలాగడుగుతున్నావనుకుంటున్నావా అక్కా" అన్నాడు రవి గద్గదికంగా.

"నీ మనసు నాకు తెలుసు రవీ, ఈ ప్రస్తావన యింకెప్పుడూ నా దగ్గర తీసుకు రావని అలాగన్నాను" అంది కస్తూరి రవి తల నిమురుతూ.

చదువుకొని తన కాళ్ళమీద తను నిలబడి అప్పుడు తన ఆశయాలకు తగినవాణ్ని చేసు కొని బ్రతుకులో బంగారం పండించుకుందా మనుకున్న అక్క జీవితం యిలా ముగ్గిపోనే

## స్థానబలం

గోపయ్య ఎన్నికకు నిలిచాడు
కొండెక్కి దేవుణ్ని కొలిచాడు
గోపయ్య ఎన్నికలో గెలిచాడు
ఆపైన మంత్రిగా మారాడు
దేవుడే కొండదిగి వచ్చాడు
గోపయ్యను దర్శించి పోయాడు

— నాగభైరవ.

—డిపోవడం రవికి చాలా బాధని కలిగి స్తోంది. అక్కకు యిప్పుడు తెలియడంలేదు గాని జీవితపు చరమాంకంలో నిలబడి తను వింత నిస్సారమయిన జీవితాన్ని గడిపింది తలుచుకుంటే గుండె బ్రద్దలవదా?

పూరినించి వచ్చినదగ్గర్నుంచీ రవికి మనసు మనసులో లేదు. ప్రిన్సిపాలు రామ చంద్రరావుగారు యాభై అయిదేళ్ల దగ్గర పడుతున్నా, నియమబద్ధమైన జీవితం గడపడం వల్లనేమో చాలా ఆరోగ్యంగా నలభై ఏళ్ళ యువకుడిలా వున్నారు. ఆయన చదువూ, సంస్కారం, మేనర్స్, రవిని ముగ్ధుడ్ని చేసేయి. ఆయనతో మాట్లాడ డమే ఆదో మధురమయిన అనుభవం అని పించింది రవికి.

విశాలమైన ఫాలభాగంతో కలువరేకు ల్లాంటి కళ్ళతో అందంగా వున్న కస్తూరి ఫోటో చూసి ఆయన ముగ్ధులయ్యారు. చదువు, వయసు, అందం, అన్నీ తనుకోరు కున్నట్టుగానే వున్నాయి. తను పెళ్ళంటూ చేసుకుంటే ఈ అమ్మాయినే చేసుకోవాలి. లేకపోతే మాట్లాడకుండా వూరుకోవడం వుత్తమం అంటూ తన నిర్ణయాన్ని రవికి తెలియజేసేరు రావుగారు.

రవి కస్తూరి గురించి అన్ని విషయాలూ చెప్పి రావుగార్ని తమ యింటికి ఆహ్వానించి, తిరిగి వచ్చేసేడు.

* * *

కస్తూరి స్కూలునుండి యింటికి వచ్చే టప్పటికి భార్యాభర్తలిద్దరూ పిల్లలతో సర్దేస్తూ తెగకష్టపడి పోతున్నారు.

హాలు ప్రక్కన గదిలోని యిక్కడ్నుకుల భారసాల నాటి ఫొటోలన్నీతీసి అటకెక్కించి ఆ యింట్లో సుధ తెచ్చిన మంచం, డ్రెస్సింగ్ టేబిలు గట్రా వేసి నానా హంగామా చేస్తున్నారు రవీ సుధాకలసి. "ఏమిట్రా ఈ హడావిడి" ఆశ్చర్యపోతూ అడిగింది కస్తూరి. "మా కాలేజీ ప్రిన్సి పాలుగారు ఈ వూరు వస్తున్నారు. ఏదో సెమినారులో వుపన్యాసం యివ్వడానికి. ఈ వారమంతా ఈ వూర్లోనే వుంటారట. నేను వింతో బ్రతిమిలాడి మనింట్లో ఈ నాలుగు రోజులూ వుండడానికి ఒప్పించాను. ఆయన వుండడానికి యీ గది తయారు చేస్తున్నాం" అన్నాడు రవి టేబిలు తుడుస్తూ. "నీకు నెలరు పోయేది నెత్తికి


రాసుకోవడం బాగా తెలుసుగా రవీ. ఆయన ఓ హోటల్ లో మకాం చేసేక ఒకరోజు భోజనానికి పిలిస్తే సరిపోయేదిగా. చంటి పిల్లాడితో యిది ఏం చెయ్యగలదూ." అంది కస్తూరి.

"నేను వరంగల్‌లో వుండేటప్పుడు వాళ్ళింట్లో చిన్నిరోజులు భోంచేసే వాణ్ణి

కస్తూరి చేతికిచ్చి "సుధా" అంటూ భార్యని కేకేసేడు కంగారుగా.

"ఫాదర్ సీరియస్ స్టార్ట్" సుధ అన్న టెలిగ్రాం, యిచ్చాడు. సుధకు కాళ్ళాడలేదు చేతులాడలేదు. సోఫాలో కూలబడి ఏడుపు లంకించుకుంది.

సుధ తండ్రి కొకర్కే కూతురు. ఆయనకు




అటువంటిది మళ్ళీ ఆయనను అవమాన పరచడం కూడానా! రేపొక్క రోజు మనింట్లో వుండి ఆయనకు మర్యాద చేసేమంటే ఎల్లుండి ప్రొద్దుట కల్లా నేవొచ్చేస్తాను. చెప్పి సుధను పంపిం చెయ్యనా."


సుధ నీళ్ళు నిండిన కళ్ళతో కస్తూరి వైపు చూస్తోంది.

రవి, సుధను పంపించి, కస్తూరి పని మనిషిని కేకేయించి సాయం పడుకో బెట్టుకుంది.

పొద్దున్నే లేచి స్నానంచేసి, పెసరట్టు, ఉప్మా తయారుచేసింది. టాక్సీ ఆగిన చప్పుడు విని కిటికీలో నించి చూసింది కస్తూరి. సూటులో, హుందాగా, పొడుగ్గా వున్న రావుగార్ని చూసేటప్పటికి కస్తూరి గుండెలు దడ దడా కొట్టుకున్నాయి. ప్రిన్సిపాలుగారనగానే బట్టబుర్ర ముసలా యనుకుంది కస్తూరి.

"రవీ" కేకేసేరు రావుగారు.

కర్తవ్యం గుర్తుకు తెచ్చుకొని గబగబా గుమ్మందగ్గర కొచ్చి ముఖం మీదికి నవ్వు తెచ్చుకొని నమస్కారం చేసి "లోపలికి



తెలుసా? 'నాకో కూతురుంటే నిన్ను తప్ప కుండా అల్లుణ్ణి చేసేసుకుందును రవీ' అనే వారు. అటువంటాయన రాకరాక యిూ వూరొస్తుంటే హోటలులో పెట్టనా! మీ వదినా మరదళ్ళు కనికరించకపోతే చెన్నైనా చెయ్యి కాళ్ళుకొని ..."

"చాలే నువ్వు చెయ్యి కాళ్ళుకుంటే ఆయన కడుపలా అప్పుడంలా కాలవలసిందే" అంది కస్తూరి. సుధ పక్కన వచ్చింది. కావలసిన సామాన్లన్నీ తెచ్చి ఇంట్లో పెట్టేసేడు రవి. "శిష్యుడి ప్రయోజకత్వానికి గురువు గారు ఐస్సైపోవాలి" రవి హడావిడి చూసి కస్తూరికి నవ్వొచ్చింది.

"రేపుపొద్దున్న తొమ్మిది గంటలకు రావు గారొచ్చేటప్పటికి ఉప్మా పెసరట్ తయారు చేసి..." ఆగిపోయాడు రవి.

"ఎదురుగా పెట్టి కళ్ళనొత్తుకొని" అంటూ రవి చూపు ననుసరించి చూసింది కస్తూరి.

టెలిగ్రాం సంతకం చేసి తీసుకున్నాడు రవి "రావుగారి ప్రయాణం కేన్సిలయిందే మో!" అంది కస్తూరి. టెలిగ్రాం

సుధన్నా, రవి అన్నా వల్లమాలిన ప్రేమ

"ఏడుగంటలకి కేదో ట్రైనున్నట్టుంది. సుధ నెక్కించి వస్తాను" అన్నాడు రవి దిగులుగా సుధ వైపూ కస్తూరి వైపూ చూస్తూ.

"అదనలే ఏడుస్తుంటే ఒక్కదాన్నీ రైలెక్కిస్తావా? ఆయన కెలా వుందో ఏమో. నువ్వు కూడా సుధతో వెళ్ళి మామయ్యగారిని చూసిరా. లేక పోతే బావుండదు" అంది కస్తూరి.

"మరి నా ప్రిన్సిపాలుగారు" తెల్ల మొహం వేసి అడిగారు రవి.

కస్తూరికి ఒళ్ళు మండింది.

"నీ ప్రిన్సిపాలు తగలెయ్యా. రవి అర్థం టుగా వూరికెళ్ళేడు" అని టెలిగ్రాం చూపిస్తాలే. "నువ్వొచ్చాక మేళతాళాలతో యింటికి తీసుకొద్దువుగాని" అంటూ విసుక్కుంది కస్తూరి

"అయ్యగారో. అలాగయితే సుధ నొక్కదాన్నే పంపేస్తాను. 'అంతటాయన మనింటికి రావడమే మనకు గొప్ప గౌరవం.

# కుడుములు ఉండ్రాళ్లు

## కుడుములు

బియ్యం శుభ్రంగా కడిగి నానబెట్టి పిండి దంపించాలి. శేరు పిండికి పావుకిలో బెల్లం, అరసోల పచ్చిసెనగపప్పు.

ఒక గిన్నెలో కాచిన నీళ్ళుపోసి మరగనివ్వండి, పచ్చిసెనగపప్పు ముందే నానబెట్టి వుంచుకోవాలి. బెల్లం సన్నగా తరిగి పెట్టుకోవాలి. నానిన పప్పు, తరిగిన బెల్లమూ, బియ్యపుపిండి, చిటికెడు ఉప్పు ఒక బేసినులో వేసి గడ్డలు లేకుండ కలపాలి. మరుగుతున్న నీళ్ళు కొద్ది కొద్దిగా చల్లుతూ ముద్దలా కలపాలి. ఈ ముద్దని నిమ్మకాయంత వుండలు చేసి అరచేతిలో వేసి వత్తినట్టు గాతే కుడుము ఆకారంలో వస్తుంది. అన్నీ అలా బిళ్ళలు చేసుకున్నాక పెద్ద గిన్నెగాని అన్నం వండుకునే పాత్రగాని తీసుకుని కాస్త గడ్డి వేసి కొద్దిగా నీళ్ళుపోసి పొయ్యిమీద పెట్టాలి. నీళ్ళు కాగి ఆవిరి వస్తుండగా చేసి వుంచుకున్న కుడుములు వరసగా గడ్డిమీద పేర్చాలి. పైన మరికాస్త గడ్డి వేసి మరో వరస పేర్చాలి. యిలా గిన్నె నిండా అంచెలంచెలుగా పేర్చి మూత పెట్టాలి. అరగంటలో కుడుము వుడికి గట్టిపడుతుంది. గిన్నె పొయ్యిమీద నుంచి దించి చల్లాక తీసి పెట్టుకోవాలి. ఆ బాన వసతిలేనివారు ఇడ్లీ కుక్కరులో వండవచ్చు.

## ఉండ్రాళ్లు

బియ్యం శుభ్రంగా కడిగి బట్టమీద ఆరబోయ్యాలి బాగా నీరు ఇంకిపోయిన తరువాత తడిచేతో నిమ్మకాయంత వుండలు చేసుకుని కుడుములు వండినట్లే వండాలి.

## జిల్లేడుకాయలు

శేరు బియ్యపు పిండి, శేరు పచ్చిసెనగపప్పు, కిలో బెల్లం, 5 గ్రాముల యాలక్కాయలు.

పచ్చిసెనగపప్పు పలుకు లేకుండా వండి రోట్లో వేసి తొక్కాలి. అందులో బెల్లం, యాలక్కాయలు కూడా వేసి కలిపేలా తొక్కి పూర్ణంముద్దలా తయారుచెయ్యాలి. బియ్యపు పిండిలో కొద్దిగా తరిగిన బెల్లం (తోపు పిండి సప్పగ లేకుండా వుండడానికి)




రండి, రవి వస్తాడు'' అంటూ సాదరంగా ఆహ్వానించింది.

గుమ్మంలోనే నిలుచున్న కస్తూరిని చూసి రావుగారు మంత్రముగ్ధుడిలా నిలబడిపోయారు.

ఆయనకు రవి, సుధ, కష్టపడి సర్దిన గది చూపించి పనిమనిషి చేత సామానులు లోపల పెట్టించింది.

ఆయన బట్టలు మార్చుకొని మొహం కడుక్కొని వచ్చేసరికి టిఫినూ, యాపిల్ ముక్కలూ ప్లేట్లులో పెట్టి టేబిల్ మీద సర్దించింది కస్తూరి. మళ్ళీ మర్యాదకు తనే మోసిన మంచినీళ్ళ గ్లాసు తీసుకొని తనే వెళ్ళింది.

రావుగారు డ్రెస్సింగ్ టేబిలు ముందు కూర్చుని తలదువ్వుకొంటున్నారు. కస్తూరిని అద్దంలో చూసి వెనక్కి తిరిగి ''కూర్చోండి. రవి ఎక్కడికి వెళ్ళాడూ,'' అన్నారు ఆమెను పరీక్షగా చూస్తూ. రాత్రి వచ్చిన టెలిగ్రాం సంగతి వివరంగా చెప్పింది కస్తూరి. ''యిదంతా తనకూ కస్తూరికి ఏకాంతం కలిగించడానికి రవి చేసిన గమ్మత్తేమో''

## చిదంబర రహస్యం

అన్న అనుమానం వచ్చింది రావుగారికి. ''అరె యిలా అని తెలిస్తే నేనైనా హోటల్లో దిగుదును కదా. అనవసరంగా మీకు యిబ్బంది కలిగించాను'' అంటూ నొచ్చుకున్నారు రావుగారు.

''యిబ్బందేముందండీ. రవి రేపు మధ్యాహ్నానికల్లా వచ్చేస్తాడు. ఏదో ఆ సెమినారు వదలనగాని లేకపోతే మీలాంటి వారు మా యింటికి వస్తారా'' అంది కస్తూరి.

కస్తూరి ఆ మాటలు ముఖస్తుతి కోసం అనలేదు. నిజంగానే అంది.

''ఏ సెమినారు'' అని రావుగారు అడుగలేదు/ రవి చాలా అబద్ధాలు ఆడేడన్నమాట.

''మీరు కూడా కొంచెం తీసుకోండి'' అంటూ యాపిల్ ముక్కలు కస్తూరి వైపు జరిపారు.

అతనితో టిఫిన్ తింటుంటే కస్తూరికి ఆ అనుభవం చాలా విచిత్రంగా అనిపించింది. కాఫీ తాగుతూ— ఆమె వుద్యోగం గురించీ, స్కూలు గురించీ వుత్సాహంగా వివరాలు అడిగారు రావుగారు.

''ఏమైనా పుస్తకాలు చదువుతారా ?'' అడిగారు రావుగారు కాఫీకప్పు టీపాయిమీద పెడుతూ.

పుస్తకాలనేటప్పటికి కస్తూరికి ఎక్కడలేని ఉత్సాహం పుట్టుకొచ్చింది.

''మాన్ నవల్సేవైనా చదివారా''సంభాషణ కొనసాగించారు రావుగారు.


''చదవడం కాదు. ఆయన నవల్సొకటి యింట్లో వుంటే గొరికిన దొరికినప్పుడల్లా చదువుతుంటాను'' అంది కస్తూరి హుషారుగా. సంభాషణ సాగుతుండగానే పనిమనిషి వచ్చి వంట సంగతి గుర్తు చేసింది

కస్తూరి లేచి, ''నేను వంటపని పూర్తి చేసేసి వస్తాను. మీరు కాసేపు రెస్టు తీసుకోండి. ఏం కావలసినా పిలవండి. మీకు ఏ మాత్రం మర్యాద లోపం జరిగినా మా రవి వూరుకోడు. నన్ను క్షమించడు'' అంటూ నవ్వి బయటకు వచ్చేసింది కస్తూరి నవ్వుతుంటే ఆమె అందమైన పలువరుస చూస్తూ వుండిపోయారు ఆయన. రావుగారికి కస్తూరి చాలా ఉత్సాహంగానే కని

రవ్వ నాదిరి విసురుకోవాలి. శేరు రవ్వకి అరకిలో బెల్లం. ఒక కొబ్బరికాయ.

బెల్లం సన్నగా తరిగి పెట్టుకోవాలి. కొబ్బరి రెండు చిప్పల్లోదీ తురుముకోవాలి. రవ్వ కొలుచుకుని గ్లాసుకి రెండు గ్లాసుల చొప్పున నీళ్ళు ఒక గిన్నెలో పోసి పొయ్యిమీద పెట్టి మరగనివ్వాలి. మరుగుతున్న నీటిలో చిటికెడు వుప్పు, తరిగిన బెల్లం, కొబ్బరి కోరూ, రవ్వాపోసి కలపాలి. తర్వాత మూత పెట్టి సన్నని సెగన వుమ్మగిల నివ్వాలి. పలుకు లేకుండా వుమ్మగిలాక దించి చల్లారనిచ్చి చిటికెడు వుప్పు వేసి మరుగుతున్న నీటితో ముద్దలా కలుపుకోవాలి. దానిని విస్తూకా యింత వుండలు చేసుకుని వక్కొక్కవుండని అరచేతిలో వేసుకుని కుడి చేత్తో వెడల్పుగా తట్టుకోవాలి అందులో తగినంత పూర్ణం ముద్ద పెట్టి చుట్టూ పిండితో కప్పివేసి దోసిలితో మృదువుగా నొక్కి పట్టాయితే జిల్లేడుకాయ ఆకారం వస్తుంది (కజ్జికాయ మాదిరి అనుకోండి) యిలా అన్ని కాయలూ చేసుకుని కుడుములు వండినట్లే వండాలి.

— శ్రీమతి సరస్వతి.




పించింది తనంటే అయిష్టత యేమీ కనిపించలేదు. పెళ్ళంటే యేమంటుందో. చదువూ సంస్కారం వున్నవాళ్ళెవరయినా అతిథితో యిలాగే ప్రవర్తిస్తారు. అమ్మాతానికే తను ఆమెమీద ఆశలు పెంచుకోనక్కర్లేదు, అనుకున్నారు. కాసేపు ఫిల్మ్ ఫేర్ తిరగేసేరు. ట్రెయిన్‌లో కని తీసుకొన్న లైఫ్ తిరగవేసేరు. తన అప్త మిత్రులందరూ తన మీద తిరుగుబాటు చేసినట్టుగా ఒంటరిగా ఫీలయ్యారు రావుగారు ఒక్క అక్షరం మీదా మనసు నిలవక.

యింతకాలం తను పెండ్లి లేకుండా ఎలా వున్నాడు. కస్తూరి కాసేపు వంటింట్లోకి వెళ్తేనే తనకేమీ తోచడం లేదు, అని ఆశ్చర్యపోతూ లేచి వంటింటి వైపు వెళ్ళేరు

వంటింట్లో కస్తూరి ఝాన్సీ రాణీలా నడుంచుట్టూ కొంగు బిగించి వంటగిన్నెలతో యుద్ధం చేస్తోంది. చెమటకు జాకెటు తడిసి ఒంటికి ఆప్యాయంగా అంటుకుపోయింది.

నేనా జాకెట్టు నయితే ఎంత బావుణ్ణు అనిపించింది రావుగారికి. తన వూహకి తనకే నవ్వొచ్చింది ఈ వయసులో రావలసిన వూహలు కావివి. కాని తన కిప్పుడే వయసొచ్చి నట్టుంది.

కస్తూరి అయ్యన్ని చూసి తడబడి పైట సర్దుకుంది.

"నాకు పదింటికి కాలేజీకి వెళ్ళగానే ఒక కప్పు కాఫీ త్రాగడం అలవాటు. మీరు శ్రమనుకోకపోతే..."

"అయ్యో అదేంటండి. మీరు పిలిస్తే నేను వచ్చేదాన్నిగా. వుండండి నేను కాఫీ చేసి పట్టుకొస్తాను." అంటూ కంగారు పడింది కస్తూరి.

"మీరు నన్ను అతి మర్యాద చేస్తే భరించ లేనండోయ్. కంగారేం లేదు. నెమ్మదిగా చెయ్యండి" అంటూ అక్కడున్న స్టూలు మీద కూర్చున్నారు. ఏ పాలయినా పొంగి కస్తూరి చేతిమీద పడితే, తను ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని, తన వూహలకు తనకే నవ్వొచ్చింది. కాఫీ త్రాగుతూ, కబుర్లు చెపుతూ కూర్చున్నారు రావుగారు వంటింట్లో కస్తూరికి కంపెనీ యిస్తూ.

మధ్యాహ్నం కస్తూరి భోజనం వడ్డిస్తుంటే,

"మీరు కూడా కూర్చోండి. యిద్దరం వడ్డించుకు తిందాం" అంటూ రావుగారు ఆమెను బలవంతంగా కూర్చోబెట్టేరు.

"మా నాయరు ఏం కూరంటే మాట్లాడడు. మనం తిని పెట్టితే రుచిని బట్టి ఏ కూర అనుకుంటే అదే" అంటూ కబుర్లు చెపుతూ రావుగారు అన్నం కలుపుతున్న కస్తూరికి నెయ్యి వడ్డించారు. కస్తూరి తలెత్తి అతని వైపు చూసింది. రావుగారు కూడా ఆమె కళ్ళల్లోకి ఆప్యాయంగా చూసేరు.

రావుగారు గుత్తివంకాయ కూరను మెచ్చుకుంటుంటే కస్తూరికి గుండెలో గిలిగింతలు పెట్టినట్టయింది.

వెండిగిన్నెలో పాయసం స్పూన్‌తో తింటూ పక్కున నవ్వేరు.

"నా వంట చూస్తే నవ్వొస్తుందా మీకు." అందంగా కోపగించుకుంది కస్తూరి.

"అయామ్ సారీ. మీరలా అపార్థం చేసుకోకండి. నేననుకున్నదేంటంటే యిలా మీ చేతి వంట పదిరోజులు తిన్నానంటే నా సూట్లన్నీ బిగువయిపోతాయి. అందుకని నవ్వొచ్చింది." రావుగారు అంటుంటే కస్తూరి పకపకా చిన్నపిల్లలా నవ్వేసింది. తరువాత కస్తూరికి చాలా ఆశ్చర్యంవేసింది. తను యింత ఫ్రీగా మాస్టారితో నవ్వి ఎంత కాలమయింది

రవి వెళ్ళిపోయాక తనను నవ్వించడానికి ప్రయత్నం చేసినా పెదాలు విడీవిడనట్టుగా చిరునవ్వేగాని యింత గలగలా నవ్వలేదు లాగ తన విషణ్ణత అంతా కొట్టుకు పోయేటట్టు నవ్వడూ నవ్వలేదు.

కస్తూరి మనసంతా చాలా హుషారుగా వుంది.

యిద్దరు చదువుకున్నవాళ్ళు, పుస్తకాల పిచ్చివాళ్ళు కలిస్తే యిక కబురు కు

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్కెడి గుడివర్ల, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17

దేవి పిల్సు REGD

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS. SEENU & CO., MADRAS-21



GLANDINER
Ayurvedic
BREAST MASSAGE OIL
FOR FEMALE
Made in India by
BESTON HERBAL PRODUCT
99, DURGA CHARAN DOCTOR ROAD
Post Box No 11241, Calcutta-700014
ORDER HONOURED BY V.P.P.
3 Phials Rs. 24.75 6 Phials Rs. 49.50
Postage Rs. 6 80 Postage Rs. 8.30
Wanted
Dealers & Stockist.
All prices including Sales Tax




# చిదంబర రహస్యం

రాకేముంటాయి. మానసికంగా ఒకరి సాన్నిధ్యం మరొకరికి చాలా యిష్టంగా కూడా వుంది.

"ప్రొఫెసర్లకు మతిమరు పంటారు కదా. మీ అనుభవం ఏదైనా చెప్పండి" అంది కస్తూరి.

రావుగారికి "తమ పెళ్ళి కానివాడినన్న విషయం రవి ఆమెకు చెప్పేడో లేదో" అను మానం వచ్చింది.

ఒకసారి మాకు మెకానికల్ సెక్షన్ లోకి ప్రొఫెసరొకాయన వచ్చేరు క్రొత్తగా. ఆఫీసులో నాతో మాట్లాడుతూ, "మీ కభ్యంతరం లేకపోతే సాయంత్రం సినిమాకు వెళ్దాం" అన్నాడు. సరేనన్నాము. "ఫేమిలీతో వెళ్దామండీ" అన్నాడు. సరే నన్నాను.

"రెడీగా వుండమని ఇంటికి ఫోన్ చేస్తే మంచిది కదా" అన్నారాయన

అలాగే నన ఫోన్ చేసేను. నాయుర్ పలికేడు.

"సినిమా కెళ్దాం అమ్మగార్ని రెడీగా వుండమను" అన్నాను

నాయరుకి మతి పోయింది. "ఏ అమ్మ గారండి" అన్నాడు

నాకు జ్ఞాపకం వచ్చి ఫోన్ పెట్టేసి, "సారీసార్. నేను పెళ్ళి చేసుకోలేదు. అందు కని అమ్మగారు లేరు" అన్నాను


"ఆయనక్కడే పడి పడి నవ్వేరు తరవాత ఆయన యింటికి వెళి పెళ్ళంతో చెప్పి నవ్వుకొని వుంటారు" అన్నారు రావుగారు.

రావుగారి మాటలకు కస్తూరి కూడా తెగ నవ్వింది

"జోక్ బాగానే వుంది. యింతకీ మీరు పెళ్ళి చేసుకోవడం మర్చిపోయారా" అంది కస్తూరి నవ్వుతూ.

"మర్చిపోలేదండీ. ప్రేమించి పెళ్ళి చేసుకుందా మను కున్నాను. ఛాన్సు దొరకలేదు" అన్నారు రావుగారు ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

మరదలు సుధ పుట్టింటి కెళ్ళినప్పుడు శలవొస్తే మహా బోరుగా వుండేది కస్తూరికి. అటువంటిది ఆ వేళ చింత హాయిగా గడిచింది. రావుగారికి పెళ్ళవలేదన్న సంగతి విన్నాక అతనికీ తనకూ మధ్యనున్న




## మాటల్ని మింగకు

మాటల్ని మింగకు చేదుబిళ్ళలా,
చూపుల్ని [illegible]
ఆ కారణంగా హత్య చేయకు
ఆత్మీయతా స్పందనల్ని.

అంతగా కణకణలాడితే
ఆవతలికి విసిరేయి అందాల్ని.
అంతో ఇంతో కవికరమూరితే
అచ్ఛాదించుకో నేత్రాల్ని.

నీ కళ్ళలోంచి దూకుతున్నాయి
నల్లకలువల వెల్లువలు.
నీ చూపులోంచి దిగుతున్నాయి
తీగ మెరుపుల వ్యాగన్సు.

ఇదే నేను తట్టుకోలేనిది.
ఇంత మౌనంగా జరిగే చిత్రహత్యకు
ఎదురు తిరగకుండా
ఎలా తప్పుకునేది.

— డా॥ సి. నారాయణరెడ్డి.

దూరం మరీ తగ్గిపోయినట్లనిపించింది.

రాత్రి పదింటికి కస్తూరి వేడిపాలు తీసుకొచ్చి ఆయనకిచ్చి "గుడ్‌నైట్" చెప్పి వెళ్ళిపోతుంటే ప్రపంచమంతా శూన్యమైపోయినట్లనిపించింది రావుగారికి.

తలుపు గెడ వేసుకొని పడుకున్న కస్తూరికి ఏవేవో ఆలోచనలు సినిమా రీళ్ళలా మనసులో తిరుగుతుంటే చాలాసేపు నిద్ర పట్టలేదు.

గడియారం పన్నెండు కొడుతుంటే కస్తూరి లేచి బయటికెళ్ళొచ్చి పడుకుంది. మాగన్ను పడుతుంటే తలుపుకున్న చెక్క గెడ బయట నుంచి తీసిన చప్పుడయి చటుక్కున కళ్ళు తెరచి చూసింది. సగం తెరుచుకున్న తలుపు కవతల జీరో బల్బు వెలుతురులో కనబడ్డ నల్లని ఆకారం చూసి గుండెలవిసేలా కెవ్వున గట్టిగా అరచి కళ్ళు గట్టిగా మూసుకుంది కస్తూరి భయంగా.

నిద్రకోసం అవస్థ పడుతున్న రావుగారు గబగబా పరిగెత్తుకొచ్చేరు.

భయంతో వణుకుతున్న కస్తూరిని భుజం మీద చెయ్యివేసి దగ్గరగా అదుముకొని, "ఏమయింది కస్తూరీ పీడకలేమైనా వచ్చిందా" అన్నారు, రెండో చేత్తో కస్తూరి ముఖం మీద చేతులు తీసేస్తూ.

"దెయ్యం" అంది కస్తూరి, ఆ మాట ఉచ్చరించడానికి మరింత భయపడుతూ.

"కస్తూరీ, మై డియర్, నేనిదగ్గరుండగా ఏ దెయ్యం నీ దగ్గరకు రాలేదు" అంటూ ఆమె తలను తన విశాల వక్షానికి అదుముకొని ఆమె నుదురుమీద ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నాడు.

కస్తూరికి ఒద్దు అనాలనిపించలేదు.

మర్నాడు పుదయం భార్యతో వచ్చిన రవి శోభనపు పెళ్ళికూతురులా వున్న కస్తూరిని చూసి తృప్తిగా నవ్వేడు.

రవి రిజిస్ట్రారాఫీసుకి వెళ్ళొచ్చి "రేపు రమ్మన్నారండీ" అన్నాడు.

"ఏం యివేళ కుదరదా" అంటున్న రావుగార్ని చూసి పక్కున నవ్వింది సుధ.

"రవీ కట్నం యివ్వందే నేను పెళ్ళి చేసుకోనోయ్. మీ ఆవిడకు మంచిలోకువగా వుంది." అన్నారు రావుగారు గంభీరంగా మొహం పెట్టి.

రవి సుధవైపు తప్పన్నట్టు చూసేడు.

"మీకో అబ్బాయి పుట్టగానే యివ్వ[illegible] అమ్మాయిని మాకిచ్చెయ్యాలి." అన్నారు రావుగారు చిరునవ్వుతో.

"యిప్పట్నుంచీ అయితే అడ్డమని. [illegible] రావుగారి బుర్రంటే జీనియస్ బుర్ర" అంది సుధ నవ్వుతూ.

పక్క గదిలో వున్న కస్తూరికి నవ్వాగలేదు.

"అంతా సరేగాని నిన్న శంకరం పెళ్ళాం దగ్గర నల్లచీరెందుకు తీసుకున్నారండీ" ఎవరూ లేకుండా చూసి అనుమానంగా అడిగింది సుధ.

"అది చెప్పను. చిదంబర రహస్యం" అంటూ గదిలోనుంచి బయటకు వచ్చి పాపనెత్తుకొని తృప్తిగా ముద్దు పెట్టుకున్నాడు రవి.

